
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 7 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04



# క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుంది...

**- మిషన్ - పరివర్తన్ యువతేజం కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎస్పీ**

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

**హాలియా, ఫిబ్రవరి 6(ప్రజా జ్యోతి) :** క్రీడలతో క్రీడాకారుల్లో స్నేహభావం పెంపొందుతుందని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ – యువ తేజం కార్యక్రమంలో భాగంగా గురువారం హాలియా పట్టణ కేంద్రంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ క్రీడలను ప్రారంభించి కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. అనంతరం



# భానుడి.. భగభగలు





## ఈ ఏడాది ఎండలు మరింత ఎక్కువగా ఉండే చాన్స్



**నిడమనూరు, ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి):** సాధారణంగా వేసవి కాలం ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభమైంది మే చివరి వరకు ఉంటుంది. కానీ గత కొన్నేళ్లుగా వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా మార్చి మొదట్లోనే ఎండలు మండిపోతు న్నాయి. అయితే, ఈ ఏడాది ఒక నెల ముందుగానే అంటే.. ఫిబ్రవరి మొదటి వారం నుంచే భానుడు తన ప్రతాపం చూపనున్నాడు. మరో షాకింగ్ వార్త ఏమిం టంటే.. సాధారణంగా ఏప్రిల్ మధ్యలో నమోదయ్యే ఉష్ణోగ్రతలు ఫిబ్రవరి రెండో వారంలోనే నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది.

**-సాధారణం కంటే అధికంగా...**

ఈ ఏడాది జనవరి నెల సైతం వేడి, పొడి నెలగా రికార్డులకు ఎక్కినట్లు భారత వాతావరణ విభాగం (ఐఎండి) వెల్లడించింది. అలాగే దీర్ఘకాల సగటు (1971-2020) వర్షపాతమైన 22.7 మిల్లీమీటర్లతో పోల్చితే ఫిబ్రవరి నెలలో 81 శాతం తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశముందని పేర్కొంది. 1901 నుంచి సేకరిస్తున్న సమాచారం ప్రకారం.. 2024 అత్యంత వేడి సంవత్సరంగా నమోదైన సంగతి తెలిసిందే. ఇక గతేడాది ఉష్ణోగ్రత సగటున 0.65 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఈ ఏడాది జనవరిలోనూ ఉష్ణోగ్రత సగటున 0.94 డిగ్రీలు పెరిగింది. 1958లో 1.17, 1990లో 0.97 డిగ్రీలు పెరిగాయి. ఆ తర్వాత ఇదే అధికం అని ఐఎండి పేర్కొంది. ఈ నేపథ్యంలో 2025 కూడా గత ఏడాది మాదిరిగానే ఎండలు మండిపోతాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.ఇక, ఫిబ్రవరి 15 వరకు వాతావరణంలో భిన్న పరిస్థితులు నెలకొంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఒక్కొక్కప్పుడు చల్లగాలులు, మరొక్కప్పుడు వేడిగాలులు వీస్తాయని, ఫిబ్రవరి 15 తర్వాత వేడి తీవ్రత పెరుగుతుందన్నారు. అలాగే వచ్చే వారం నుంచి ఉత్తర, మధ్య, తూర్పు భారతంలోని కొన్ని ప్రాంతాల్లో 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరుగుతాయని నిపుణులు భావిస్తున్నారు. దక్షిణ, వాయువ్య భారతంలోని కొన్ని మినహా అన్ని ప్రాంతాల్లోనూ వేడి వాతావరణం నెలకొంటుందని చెబుతున్నారు. ఇక తెలుగు రాష్ట్రాల్లోను గత రెండు రోజులుగా ఉక్కపోత ప్రారం భమైంది. దీంతో భానుడి ప్రతాపం నుంచి తప్పించుక వడం కోసం ప్రజలు ముందస్తుగానే ఏర్పాట్లు చేసుకుం టు న్నారు. మధ్య తరగతి వారు కూలర్లు.. ఉన్నోళ్లు ఏసీ షాపులకు క్యూ కడుతున్నారు. మరోవైపు ఇప్పుడే ఇలా ఉంటే.. మార్చి, ఏప్రిల్, మేలో ఎండలు ఎలా ఉంటాయోనని జనం జంకుతున్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**మార్కండేయ బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే కుంభం పూజలు**

వివరాలు 10లో..



# పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలి



**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**- రాముల బండ తండా పిహెచ్సి ఆకస్మిక తనిఖీ**

వివరాలు 6లో..

# వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణకు రంగం సిద్ధం

## ఈనెల 11 నుండి 16 వరకు బ్రహ్మోత్సవాలు





**హుజూర్ నగర్, ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యే శుభ సమయం వచ్చేసింది. ఈనెల 8 నుండి నాలుగు రోజులపాటు అధ్యయనోత్సవాలు, 11వ తేదీ నుండి వారం రోజులు వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణకు రంగం సిద్ధమైంది. వరుసగా 11 రోజులు పాటు ఈ వేడుకలు కొనసాగను న్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగులతో, మామిడి, పూల తోరణాలతో సాంప్రదాయబద్ధంగా, వేడుకలను ఘనంగా జరిపేందుకు సన్నాహాలు పూర్తి చేశామని ఈ.వో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు.

**ఈనెల 11 నుండి 16 వరకు బ్రహ్మోత్సవాలు**

హుజూర్ నగర్ పట్టణానికి సమీపంలో ఫణిగిరి గట్టుపై, కొండ గుహల్లో స్వయం వ్యక్తంగా నిలిచి భక్తుల పూజలు అందుకుంటున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణోత్సవాలు ఈ నెల 11 నుండి 16 వరకు జరగనున్నాయి. 11వ తేదీన స్వామి వారు గట్టుపైకి వేంచేస్తారు. ధ్వజారోహణం, సంతానార్థులకి గరుడ ముద్దను దంపతులకు అందించడం జరుగుతుంది. అదే రాత్రి వేళ విశ్వక్సేన ఆరాధన, ఆలయ శుద్ధి చేస్తారు. రాత్రి వేళ అంకురార్పణ, ధ్వజారోహణం దేవతాహ్వానం జరుగుతుంది. 12వ తేదీ రాత్రి 108 దివిటీలతో ఎదుర్కోలు ఉత్సవం నేత్ర పర్వంగా నిర్వహిస్తారు. గట్టు కింద కళా వేదిక పై తెలంగాణ రంగస్థల కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ కళాకారులచే డాన్స్ బేబీ డాన్స్ నిర్వహించబడును. రాత్రి 12 గంటలకు స్వామి వారు పెద్ద గరుడ వాహనంపై, అమ్మవారు గజవాహనపై ఎదుర్కోలు ఉత్సవం కన్నుల పండగగా జరుగుతుంది. తదనంతరం కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా అర్చక, యాగ్నిక స్వాములు నిర్వహిస్తారు. 13వ తేదీ శ్రీసీతారామచంద్రస్వామి అన్నదాన కమిటీ వారికి అన్నదానము. గీతా గోవిందం, అన్నమయ్య భజన మండలి వారిచే భక్తి రస కీర్తనలతో భజన కార్యక్రమం నిర్వహిస్తారు. 14వ తేదీ సప్తస్వర శ్రీనివాస భజన మండలి వారి సాంప్రదాయ భజన కీర్తనలతో కార్యక్రమం జరుగుతుంది. చక్ర పెరుమాళ్ళు పల్లకిలో వేంచేసి గట్టు పైనుంచి నగరానికి వేంచేసి చక్రస్నానం, సదస్యం ఎ:లఱఅల7నిఎఎ2.జూంవైదిక కార్యక్రమాలను అర్చకులు నిర్వహిస్తారు. 15వ తేదీ గట్టు పైనుంచి నగరానికి స్వామివారు మేళతాళాలతో భాజా భజంత్రీలతో వేంచేస్తారు. 16వ తేదీ వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో రైతు మహిళా భక్తులచే నిర్మించబడిన అద్దాల మండపంలో ఊంజల సేవ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో స్థానాచార్యుల కుటుంబ సభ్యులు, కళాకారులు సాంప్రదాయ కీర్తనలతో, అన్నమయ్య, రామదాసు, పాటలతో పవళింపు సేవతో ఉత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో ఈ వో గుజ్జుల కొండారెడ్డి, స్టానాచార్యులు, అర్చకులు, దేవాలయ అభివృద్ధి సమితి సభ్యులు,సప్తస్వర, అన్నమయ్య, గీతా గోవిందం భజన మండల సభ్యులు, విశేషంగా మహిళలు పాల్గొంటారు.

# విద్యార్థులు విద్యలో రాణించాలి

### -సూదగాని కనకయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**తుంగతుర్తి, ఫిబ్రవరి 6, (ప్రజా జ్యోతి)** విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచిస్థాయికి చేరుకోవాలని మండల విద్యాధికారి బోయిన లింగయ్య అన్నారు. వెంపటి గ్రామానికి చెందిన సుదగాని కనకయ్య పదవ వర్ధంతి సందర్భంగా తన తమ్ముడి జ్ఞాపకార్థం రిటైర్డ్ ఉపాధ్యాయులు సుదగాని రాజయ్య.. దంపతులు ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట రామనర్సమ్మ రూ. 20 వేల విలువచేసే నోటు పుస్తకాలు, పలకలను మండల పరిధిలోని వెంపటి మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎంఈఓ బోయిన లింగయ్య, వెంపటి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మేడబోయిన శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం, జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సుదగాని రాజయ్య మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం తన సోదరుని వర్ధంతి సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధి కోసం తోడ్పాటునందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య,మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, గట్టు మాధవి, బండారు భవాని, నిమ్మరబోయిన నవీన, జీడి అనిల్ కుమార్, మిట్ట గడుపుల విక్రం, రమాదేవి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# కులగణన దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టం

### -సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
### -బీ.సీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు అమలుకు మంత్రి ఉత్తమ్ కృషి






**హుజూర్ నగర్, ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి):** కుల గణన దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టమని హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు, టీపీసీసీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ పాషా లు అన్నారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ఆచరణను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చూపిస్తుందని, భవిష్యత్తులో రాష్ట్ర వనరులను, సంపదను, కుల గణన సర్వే ప్రకారం అందించవచ్చునని, రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ అవకాశాలను ఈ కుల గుణంకాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ పట్టణ బీసీ కమిటీ అధ్యక్షులు పుప్పాల రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. తెలంగాణ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో పారదర్శకంగా బీసీల కులగణన నిర్వహించి అసెంబ్లీలో కులగణన జాబితాను ప్రజలముందు ఉంచే ప్రక్రియలో కీలక పాత్ర పోషించటంలో స్థానిక శాసనసభ్యులు, మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన కృషి అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల అందరికీ గర్వకారణమన్నారు. బీసీ కుల గణన ప్రక్రియను విజయవంతం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, సీతక్క చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం నాయకులు జక్కుల మల్లయ్య, సమ్మెట సుబ్బరాజు, చిట్యాల అమర్నాథ్ రెడ్డి, జక్కుల నరేందర్, తేజావత్ రాజా, కారింగుల వెంకటేశ్వర్లు, మొదల సైదులు, తెప్పని యలమంద, జక్కుల శ %బయ్య, కంకణాల పుల్లయ్య, బోడ్డు గోవిందరావు, బెల్లంకొండ శీను, పెద్దబ్బాయి, కందుల వెంకటేశ్వర్లు, ఎస్కే ముస్తఫా, గంజి శివ, క్రాంతి కుమార్, యూసుఫ్, రాయల వెంకటేశ్వర్లు, పాలకూరి లాలు, చెనగాని బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నోముల కోటయ్య యాదవ్ మృతి పట్ల సంతాపం



**నకిరేకల్ ఫిబ్రవరి 6(ప్రజాజ్యోతి)** మండలంలోని పాలెం గ్రామానికి చెందిన ( ఎక్సైజ్ డిపార్ట్మెంట్) ఏఎస్ఐ నోముల కోటయ్య యాదవ్ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం పార్థీవ దేహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింత పున్నం, వార్డ్ నెంబర్ వెల్జాల నాగరాజు, నోముల వెంకన్న, నోముల గోవిందరాజు, మాచర్ల శేఖర్,మధు,యాదగిరి, గణేష్, లెనిన్,నాగరాజు,నవీన్ రాజశేఖర్, దళితులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి






**చిలుకూరు, ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి):** కోదాడ నియోజకవర్గ పరిధిలోని చిలుకూరు మండలం చిలుకూరు గ్రామానికి చెందిన పిల్లుట్ల పూర్ణచంద్రరావు బుధవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన కు బుధవారం ఉదయం వాంతులై అస్వస్థతకు గురి కాగా కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. తిరిగి రాత్రి 9 గంటల సమయంలో వాంతులతో పాటు గుండె పోటు రావడంతో మృతిచెందాడు. పూర్ణచంద్రరావు మృతి తో చిలుకూరు గ్రామంలో విశాద ఛాయలు అలుముకున్నాయి. పూర్ణ చంద్రరావు సైకిల్ షాప్ అంటే అందరికీ బాగా తెలిసిన వ్యక్తి, అందరితోటి చాలా స్నేహభావంతో ఉండేవాడు, కోపం అంటే తెలియని వ్యక్తి, చిన్ననాటి నుండి కమ్యూనిష్టు భావజాలం కలిగి ఉండి సిపిఐ పార్టీలోనే పని చేసాడు. చిన్న వయసులోనే ఈ విధంగా జరగటం అందరిని కంటతడ పెట్టించిందని స్నేహితులు, బంధువులు కన్నీటి పర్వతం అయ్యారు. పూర్ణచంద్రరావు ఆత్మ కి శాంతి కలగాలని వేడుకున్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఆమోదం పట్ల సీఎంకు కృతజ్ఞతలు.

**నడిగూడెం, ఫిబ్రవరి 6 ,ప్రజా జ్యోతి:** తెలంగాణ శాసనసభలో ఎస్సీవర్గీకరణ బిల్లును ఆమోదింప చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారిని వారి నివాసంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం తో కలిసి గురువారం నడిగూడెం మండలం చాకిరాల గ్రామానికి చెందిన రాష్ట్ర టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ కో– ఆర్డినేటర్ యాతాకుల ప్రమోద్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆత్మీయ సమ్మేళనం



## ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాములు నాయక్ ని కలిసిన మల్లేపల్లి మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు

**మల్లేపల్లి, జనవరి 7, (ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కొండా మల్లేపల్లి మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు. తదనంతరం రాష్ట్ర అధ్యక్షులు రాములు నాయక్ ని శాల్వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కొండా మల్లేపల్లి మండల ఆల్ ఇండియా బంజర సేవా సంఘం అధ్యక్షులు రమా అధ్యక్షుడు రమావత్ లాలూ నాయక్,ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, ఉపాధ్యక్షులు మధు నాయక్, వస్రం నాయక్, గుర్రపు తండా మాజీ సర్పంచ్ అనిత రాములు నాయక్, ఆంబోతు తండా మాజీ సర్పంచ్ పవన్ నాయక్,బంజారా సంఘం కోశాధికారి నాగరాజ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుంది...


**- మిషన్ - పరివర్తన్ యువతేజం కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎస్పీ**

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**



**హాలియా,ఫిబ్రవరి6(ప్రజా జ్యోతి) :** క్రీడలతో క్రీడాకారుల్లో స్నేహభావం పెంపొందుతుందని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ – యువ తేజం కార్యక్రమంలో భాగంగా గురువారం హాలియా పట్టణ కేంద్రంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ క్రీడలను ప్రారంభించి కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ఏర్పాటుచేసిన క్రీడలతో గ్రామీణ యువతకు పోలీసులకు మధ్య స్నేహభావం పెరుగుతుందని అన్నారు. యువత చెడు మార్గంలో పయనించకుండా సరైన మార్గంలో ప్రయాణించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. క్రీడలు మానసిక శారీరక ఉల్లాసం దారుఢ్యాన్ని కలుగచేస్తాయని అన్నారు. ఆటలలో గెలుపు ఓటము లు సహజమని,స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జిల్లా పరిధిలోని అన్ని మండలాలలో 370 టీమ్ లు ఇప్పటివరకు నమోదు చేసుకోవడం జరిగిందని వీరందరికీ మండల,డివిజన్ పరిధిలో నిర్వహించి గెలుపొందిన జట్లను జిల్లా సాయి స్థాయికి ఎంపిక చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డి. ఎస్. పి రాజశేఖర్ రాజు, హాలియా సీఐ జనార్దన్ గౌడ్,ఎస్సై లు గోపాల్ రావు,ప్రసాద్, అనుముల మండలం విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వేణుధ రెడ్డి జన్మదిన వేడుకలు



**మల్లేపల్లి,జనవరి 6, (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలో వేణుధర్ రెడ్డి అభిమానులతో కలిసి కేక్ కటింగ్ చేసి తదనంతరం పేద ప్రజలకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు కైసర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, వార్డు సభ్యులు,యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ వయు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భవన ప్రారంభానికి...రాజకీయ గ్రహణం...!

**శిథిల భవనంలో బిక్కుబిక్కుమంటూ చిన్నారులు....**

**నిర్మాణం పూర్తయిన ప్రారంభానికి నోచుకోని నూతన భవనం...!!**




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 06, ( ప్రజాజ్యోతి ):** అదో శిథిలావస్థకు చేరుకున్న అంగన్వాడి భవనం... పెచ్చులూడిపోయి... ఎప్పుడు కూలిపోతుందోనని బిక్కుబిక్కుమంటు చిన్నారులు కాలం వెళ్ళదీస్తున్నారు.... సమీపంలోనే లక్షల రూపాయలు వెచ్చించి ని ర్మించిన అంగన్వాడీ భవనం... నిర్మాణం పూర్తయి దాదాపు 14 నెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోవడం లేదు... ప్రారంభోత్సవ శిలాఫలకం పైన గత ప్రభుత్వానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధుల పేర్లు ఉండటమే అడ్డంకిగా మారిందనే ప్రచారం కొనసాగుతుంది... చిన్నారులకు నీడనిచ్చే భవనంపై రాజకీయాలు మాని.. ప్రారంభించి వారి ఇబ్బందులు తొలగించాలంటూ గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఈ పరిస్థితి మిర్యాలగూడ మండలం కొత్తగూడెం లో నెలకొంది. అంగన్వాడి భవన నిర్మాణం కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఎసిడిపి నిధులు రూ. 4లక్షలు, మండల పరిషత్ నిధులు రూ. 3లక్షల తో అప్పటి ఎంపిపి నూకల సరళ చొరవతో భవన నిర్మాణం చేపట్టారు. నవంబర్ 2023 నాటికి నిర్మాణం పూర్తి చేశారు,కాగా ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ప్రారంభించలేదు. ఎన్నికల అనంతరం భవన ప్రారంభానికి శిలా ఫలకం తయారుచేసిన కాంట్రాక్టర్ జనవరి 24, 2024న ప్రారంభించేందుకు నూతన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ )ను ఆహ్వానించారు. శిలాఫలకంపై నూతన ఎమ్మెల్యే బిఎల్ఆర్ పేరుతో పాటు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహారెడ్డి, అప్పటి ఎంపిపిపి నూకల సరళ పేర్లు ఉండటం తో కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేయడం తో ప్రారంభం ఆగిపోయింది. దీంతో 14 నెలలుగా ప్రారంభానికి నోచుకోక వృథాగా పడిఉంది. గ్రామంలోని అద్దె భవనంలో కొనసాగుతున్న అంగన్వాడి -2 కేంద్రం భవనం పెచ్చులు ఊడి పడి పోతున్నాయని, పిల్లలు భయంతో ఉంటున్నారని, నూతన భవనంలోకి కేంద్రాన్ని మార్చాలని గ్రామానికి చెందిన సామశౌరి కోరుతున్నారు. ఈ విషయం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత దృష్టికి తీసుకెళ్లగా భవనం తమ శాఖ నిధులతో నిర్మించింది కాదని, నిర్మించిన శాఖ వారు తమ శాఖకు భవనం అప్పగిస్తే తాము ప్రారంభిస్తారని వివరించారు. అదేవిధంగా పెచ్చులుడుతున్న అద్దె భవనం నుంచి త్వరలో మరో అద్దె భవనంలోకి మారుస్తామన్నారు



# ఎస్సీ వర్గీకరణ బిల్లును ఉపసంహరించాలి

**- మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు మాలల సత్తా చూపిస్తాం**

**- సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం, రాస్తారోకో**



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 06, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు ఈసం సోమేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గురువారం మాల మహానాడు ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక చౌరస్తాలో రాస్తారోకో చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలిసిమెలిసి ఉన్న మాల మాదిగల మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం చిచ్చు పెట్టిందని విమర్శించారు. మాదిగలకు మద్దతునిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. మాదిగలకు తొమ్మిది శాతం రిజర్వేషన్, మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చేసిన బిల్లును ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లుగా హెచ్చరించారు. మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి కట్ట గాలి బ్రోసన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి మాలలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి మాలను సంపూర్ణ మద్దతుని ఇచ్చామన్నారు. అది మరిచి నేడు మాలలకు తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ కు పుట్టగతులు ఉండవు అన్నారు. త్వరలోనే మునుగోడు నియోజకవర్గం లో మాల మహానాడు ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగడతామని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాల మహానాడు నేతలు పాల్గొన్నారు.



# క్రీడల్లో గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకోవాలి

**-మిర్యాగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు**

**నిడమనూరు,ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి):** క్రీడల్లో గెలుపు, ఓటములు స్ఫూర్తిగా తీసుకోవాలని మిర్యాలగూడ డీఎస్పీ రాజ శేఖర్ రాజు క్రీడాకారులకు సూచించారు. గురువారం నిడమనూరు మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్రా పవార్ ఆదేశానుసారం మిషన్ పరివర్తన్– యువతేజం కార్యక్రమంలో భాగంగా నిర్వహించే కబడ్డీ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాజ శేఖర్ రాజు మాట్లాడుతూ.. కమ్యునిటీ పోలీసంగ్ ద్వార ఏర్పాటు చేసిన క్రీడా పోటీల వల్ల గ్రామీణ యువతకు పోలీసుల మధ్య స్నేహభావం పెంపొందుతుందన్నారు. యువత సమయాన్ని వృధా చేయకుండా క్రీడల్లో రాణిస్తు ఉన్నతమైన స్థానాలకు చేరుకోవచ్చాన్నారు. క్రీడలతో మానసిన ఉల్లాసం, శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. డివిజన్ స్థాయిలో గెలుపొందిన టీంలను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామన్నారు. ఈకార్యక్రమలో హలియా సీఐ జనార్ధన్ గౌడ్, నిడమనూరు ఎస్ఐ గోపాల్ రావు, ప్రసాద్, వ్యాయమా ఉపాధ్యాయులు లచ్చుయ్య, షరీఫ్, తదితరులు, పాల్గోన్నారు.



# చేనేతకు చేయూతనిద్దాం

## కోదాడలో చేనేత హస్త కళ ప్రదర్శన మరియు అమ్మకం ప్రారంభం

### చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలి

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు





**కోదాడ టౌన్, ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి)** మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే చేనేత వస్త్రాలను అందరూ ప్రోత్సహించాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల టిటిడి కళ్యాణమండపం నందు ఏర్పాటుచేసిన చేనేత హస్తకాల ప్రదర్శన మరియు అమ్మకమును వారు ప్రారంభించి మాట్లాడారు. ఇక్కడి ప్రదర్శనలో చేనేత దుస్తులు రకరకాల మోడల్స్ లో తక్కువ ధరకే లభిస్తాయని నేటి నుండి ఈనెల 20 వ తారీఖు వరకు 15 రోజులపాటు నిర్వహించే ఈ ప్రదర్శన అమ్మకములను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రావణ్ చౌదరి, వినోద్ కుమార్, వంగవీటి గురుమూర్తి, పబ్బా గీత, జగనీ ప్రసాద్, గరణే శ్రీనివాసరావు, ఆగిర్ మధు, బెలిదే భరత్, చల్ల అశోక్, బోనాల సైదారావు, వంగవీటి లోకేష్, పబ్బ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ 45వ, జిల్లా మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

**దామరచర్ల, ఫిబ్రవరి 06, ( ప్రజా జ్యోతి ):** ఫిబ్రవరి 17,18 తేదీల్లో నల్గొండలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జిల్లా 45వ మహాసభలను విజయవంతం చేయాలని దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ అన్నారు. గురువారం మహాసభల కరపత్రాలను దామరచర్ల మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి అయోమయంగా ఉంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నాలుగు నెలలు అవుతున్న కూడా ఇప్పటివరకు రాష్ట్రానికి విద్యశాఖ మంత్రిని కేటాయించలేదన్నారు. ఈ మహసభలో మేధావులతో విద్యార్థులతో చర్చించి రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై సానుకూలంగా చర్చలు జరిపి భవిష్యత్తు కార్యక్రమాలకు సిద్ధం అవుతమన్నారు. ఈ మాసభలకు విద్యార్థులు మేధావులు యువత భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ



నాయకులుఅమీన్,విగ్నేష్,అభిషేక్,విశాన్,మహేష్,హర్షిత,పింకీ,అశ్విని,త్రివేణి,ప్రియాంక,అంకిత తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి మృతి బాధాకరం:ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**కోదాడ రూరల్ ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన పిడమర్తి చిరంజీవి మరణం బాధాకరమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ లు అన్నారు. చిరంజీవి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గురువారం తెలిపారు. చిరంజీవి అంత్యక్రియలలో స్వేరో వ్యవస్థాపక అధ్యక్షులు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని చిరంజీవి భౌతిక దేహం పై పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అంత్యక్రియలలో ప్రత్యేకంగా పాల్గొని ఇద్దరు నాయకులు చిరంజీవి పడెను మోసి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు భార్య,సంధ్య,అన్నలు బల్గూరి కాశయ్య,మైసయ్య,దుర్గయ్య పిడమర్తి వెంకటేశ్వర్లు,మాతంగి ప్రభాకర్ రావు, స్వేరోస్ రాష్ట్ర నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఇంటి తలుపు తట్టే -ఎంపీడీవో పి. శంకరయ్య

**అడ్డగూడూర్ ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి, విద్యార్థుల ఇంటి తలుపు తట్టే కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం అవుతుండడం, విద్యార్థులు తెల్లవారుఝామున చదివే తీరును పరిశీలించడం , అలాగే ప్రోత్సహించడం కోసం ఎంపీడీవో శంకరయ్య మండలంలోని చిన్నపడిశాల గ్రామంలో పదవ తరగతి విద్యార్థిని మంటిపెల్లి స్పందన ఇంటికి చేరుకొని వార్షిక పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విధానాన్ని పరిశీలించడం జరిగింది. విద్యార్థినికి అవసరమైన సలహాలను ఇచ్చి, ప్రోత్సాహకంగా ఎంపీడీఓ స్వంత నిధులతో స్టడీ చైర్ మరియు రైటింగ్లో ప్యాడ్ ను అందజేశారు, తదుపరి అదే గ్రామని కి చెందిన లొడంగి ఉమ, ననుబోతు నవీన్ అనే విద్యార్థుల ఇండ్లకు చేరుకుని, వారి ప్రిపరేషన్ ను పరిశీలించి, విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఎంపీడీవో ఆకస్మికంగా విద్యార్థుల చదవడం పరిశీలించడానికి వచ్చినందుకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం, జడ్పీహెచ్ఎస్ చౌళ్ళరామారం ఉపాధ్యాయులు స్వప్న, తిలక్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# సేవాలాల్ మహారాజ్ జయంతినీ సాధారణ సెలవు దినంగా ప్రకటించాలి..

## -సేవాలాల్ సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ధరావత్ రవీందర్ నాయక్





**హుజూర్ నగర్ ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి):** ఈ నెల 15 వ తారీకున జరగనున్న శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతినీ ఐచ్చిక సెలవు దినం కాకుండా సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ధరావత్ రవీందర్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జయంతికి జిల్లాకు పది లక్షలు కేటాయించిందని అలా కాకుండా జిల్లాకు కోటి రూపాయల నిధులను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

# డాక్టర్ వేణుధ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బంజారా సేవా సంఘం అధ్యక్షులు లాలు నాయక్



**మల్లేపల్లి,జనవరి 6, (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలో వేణుధర్ రెడ్డి అభిమానులతో కలిసి కేక్ కటింగ్ చేసి తదనంతరం పేద ప్రజలకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బంజారా సంఘం అధ్యక్షులు రమావత్ లాలు నాయక్, ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, ఉపాధ్యక్షులు మధు నాయక్,కోశాధికారి నాగరాజ్ నాయక్, బంజారా సంఘం నాయకులు బాల్ సింగ్ నాయక్, గోపాల్ నాయక్, జగన్ నాయక్, రవి నాయక్,రాజు నాయక్, సుఖ్యా నాయక్,జిమ్లా నాయక్,శ్రీను నాయక్, పవన్ నాయక్ తదితర అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థులు ఎంపిక



**హాలియా,ఫిబ్రవరి6(ప్రజా జ్యోతి) :**రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు హాలియా పట్టణంలోని ఆకాంక్ష హై స్కూల్ విద్యార్థులు ఆర్. దత్తు,బి. అరవింద్ నాయక్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ తెలిపారు. జనవరి 27 న దేవరకొండ లో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ సీనియర్ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికై 7,8,9 తేదీల్లో వరంగల్ జిల్లా బోల్లి కుంటలో జరిగే పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు ప్రిన్సిపాల్ యం. రవీందర్,వైస్ ప్రిన్సిపాల్ మహమ్మద్ కరీం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# కోదాడ సమీపంలో రోడ్డుప్రమాదం

## కోదాడ మండలం నల్లబండగూడెం - రామాపురం క్రాస్ వద్ద లారీ రోడ్డుప్రమాదం



**కోదాడ రూరల్ ఫిబ్రవరి 6 ( ప్రజా జ్యోతి )** జాతీయ రహదారిపై సిమెంట్ లారీ బోల్తా పడింది. లారీ కోదాడ నుంచి విజయవాడకు వెళు తుండగా ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డారు. సిమెంట్ బస్తాలు చెల్లాచెదురుగా పడటంతో కాసేపు ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి- సిఐ ధనుంజయ





**మల్లేపల్లి,ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్రా పవార్ ఆదేశానుసారం మిషన్ పరివర్తన్– యువతేజం కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించే కబడ్డీ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లేపల్లి సిఐ ధనుంజయ,ఎస్సై రామ్మూర్తి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు పోకుండా డ్రగ్స్ కు బానిస కాకుండా సరైన మార్గంలో నడుచుకోవాలని కమ్యూనిటీ పోలీసంగ్ ద్వార ఏర్పాటు చేసిన క్రీడా పోటీల వల్ల గ్రామీణ యువతకు పోలీసుల మద్య స్నేహభావం పెంపొందుతుందన్నారు. యువత సమయాన్ని వృధా చేయకుండా క్రీడల్లో రాణిస్తు ఉన్నతమైన స్థానాలకు చేరుకోవచ్చాన్నారు. క్రీడలతో మానసిన ఉల్లాసం, శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. ఇందులో భాగంగా మొదటి బహుమతిగా గౌరికుంట తండాకు చెందిన క్రీడాకారులు, ద్వితీయ బహుమతిగా గుడి తండకు చెందిన క్రీడాకారులు గెలుపొందారు . ఈకార్యక్రమలో మల్లేపల్లి సిఐ ధనుంజయ, ఎస్సై రామ్మూర్తి,ఎంఈఓ నాగేశ్వరరావు,పోలీస్ సిబ్బంది క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ నాయక్ చేతులు మీదుగా 'చలో జంతర్ మంతర్' వాల్ పోస్టర్లు విడుదల



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 06,( ప్రజాజ్యోతి ):** గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న 'చలో జంతర్ మంతర్ ( న్యూఢిల్లీ)' కార్యక్రమం వాల్ పోస్టర్లను గురువారం డిసిసి అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ ఆవిష్కరించాడు. గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ పుట్టినరోజు అయిన ఫిబ్రవరి 15 సెలవుదినంగా ప్రకటించాలని కోరుతూ చేపట్టి ఈ కార్యక్రమానికి వేలాదిగా గిరిజనులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లావూరి రవీందర్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ కోటియా నాయక్, జవహర్ నాయక్, కృష్ణ నాయక్, శీను నాయక్, డీజే వినోద్ నాయక్, సైదా, భాష నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

### 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాజకీయపరంగా మాకు దక్కవలసిన సీట్లుహక్కుల 33 శాతం కేటాయించాలి ఏ ఐ బి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సభావాత్ రాముల నాయక్



**నల్గొండ ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి)** ఆల్ ఇండియా బంజారా సేవా సంఘఆధ్వర్యంలో గురువారం నల్గొండ పట్టణంలో నల్గొండ జిల్లా బంజారా సేవా సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలోఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా బంజారా సేవ సంగ్ అధ్యక్షుడు సపవత్ రాములు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా జనాభా దామాషా ప్రకారం 10 శాతం రిజర్వేషన్ కల్పించి రాజకీయపరంగా మాకు దక్కవలసిన సీట్లుహక్కుల కోసం కుల నిష్పత్తి ప్రకారం మేమెంతో మాకంతా కేటాయించాలని33 జిల్లాలలో ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఈరోజు నల్గొండలో ముఖ్యులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించామని ఈ కార్యక్రమం ద్వారా బంజారా జాతీసమస్యలు పరిష్కరించే విధంగా భవిష్యత్తులో కార్యచరణ రూపొందించుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ సమ్మేళనానికి హాజరైనప్రతి ఒక్క బంజారా జాతి బిడ్డలకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నలగొండ జిల్లా డిసిసి ప్రెసిడెంట్ కేతావత్ శంకర్ నాయక్ ఏఐ బి ఎస్ ఎస్ ఎల్ పాండు నాయక్ ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భగవాన్ నాయక్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బాబు నాయక్ నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు భాస్కర్ నాయక్ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు బిక్షపతి నాయక్ బంజారా నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాడ్ బెండింగ్ యూనియన్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

### -పట్టణ అధ్యక్షులుగా పంతంగి కృష్ణ ఎన్నిక



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి):** సూర్యాపేట పట్టణ రాడ్ బెండింగ్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులుగా పంతంగి కృష్ణ గెలుపొందారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సాయిని వెంకన్న ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఎన్నికల్లో 31 ఓట్ల తేడాతో దాసరి నగేష్ పై గెలుపొందినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రాడ్ బెండింగ్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి ఘనంగా సంబరాలు నిర్వహించారు. గెలుపొందిన పట్టణ అధ్యక్షుడు కృష్ణను డివిజన్ తాపీ పనివారాల సంఘం అధ్యక్షుడు వల్దాసు (రెబల్) శ్రీను అభినందించి ఐక్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ రాడ్ బెండింగ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తన గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాడ్ బెండింగ్ పట్టణ అసోసియేషన్ నాయకులు ఈదుల సురేష్,మెరుగు ప్రశాంత్,జానీ,కనుక కళ్యాణ్,ఎండి పాషా,మిర్యాల వీరబాబు,మనోజ్,జిల్లేపల్లి రాంబాబు,పాముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకోవాలి

### మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ పిసిసి సభ్యులు కొప్పుల వేనారెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా పబ్లిక్ క్లబ్ ఈసీ మెంబర్ రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అన్నప్రసాద వితరణ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకోవాలని మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పీసీసీ సభ్యులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనా రెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా పబ్లిక్ క్లబ్ ఈసీ మెంబర్ రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోగుల సహాయకులకు 200 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ప్రియ శిష్యునిగా కొప్పుల వేనారెడ్డి సుదీర్ఘకాలంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్రంగి రవి,సాజిద్,కొత్త పవన్,సైదులు,అడ్వకేట్ బత్తిని వెంకటేశ్వర్లు,భానుపురి సేవా బృందం సభ్యులు శ్రీరంగం రాము,వెంపటి శబరి,దోగుపర్తి సతీష్,బికుమల్ల కృష్ణ,తెరటపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన

**నల్గొండ, ఫిబ్రవరి 6 (ప్రజాజ్యోతి)** జీవో నెంబర్ 81 ప్రకారం 61 సంవత్సరంల వయసు పైబడిన వీఆర్ఏ వారసులకు ప్రభుత్వం కొత్తగా నియమించే విలేజ్ లెవెల్ ఆఫీసర్ నియామకాలలో ప్రాధాన్యత ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం అన్నారు. గురువారం వీఆర్ఏ జేఏసీ ఆధ్వర్యంలో అక్రమ అరెస్టు నిరసిస్తూ సుభాష్ విగ్రహం దగ్గర నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి గ్రామాల్లో పనిచేసిన వీఆర్ఏలకు జీవో నంబర్ 81,85 ప్రకారం ఇంటర్, డిగ్రీ చదివిన వారిని వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగాలలో నియామకాలు చేపట్టారు. 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ ల స్థానంలో వారి వారసులుగా ఉన్న 3797 మందికి విలేజ్ లెవెల్ అధికారి ఉద్యోగానికి ప్రాధాన్యత ఇచ్చి నియామకాలు చేపట్టాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన వీఆర్ఏ జేఏసీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తాతల కాలం నుండి గ్రామాలలో సేవలు చేసి వయసు పై పడటంతో పై ఉద్యోగాలకు అవకాశం లేకుండా ఆపిన వీరందరు గత 17 నెలలుగా రెవిన్యూ వ్యవస్థలోనే పనిచేస్తూ వారి వారసులుగా ఇంటర్, డిగ్రీ చదివిన 3797 మందికి వెంటనే ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఎదురుచూస్తూ ప్రజాపాలనలో కూడా నేటికీ రాకపోవడంతో నిరాశ వ్యక్తం చేయడం జరిగిందని పేర్కొన్నారు. వెంటనే నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలందరితో కలిసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర నాయకులు కే. నగేష్, ఏ. రవి, వీఆర్ఏ వారసులు వెంకన్న, అంజయ్య, సయ్యద్, సుధాకర్, మట్టయ్య , రాజు , వెంకటమ్మ, యమునా, రంజాన్, తదితరులు పాల్గొన్నారు.



# ఏఎన్ఎం పోస్టులను పెంచాలి

## -వంద శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలి
## -రెండవ ఏఎన్ఎం ల ధర్నాలో ఏఐటీయూసీ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్




**నల్గొండ ఫిబ్రవరి 6 (ప్రజాజ్యోతి)**ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఫిమేల్) పరీక్ష నోటిఫికేషన్ కు సంబంధించి పోస్టులు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోస్టులను పెంచడంతోపాటు పరీక్షకు అర్హతలేని వారికి 10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ తోపాటు , 100శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలని, రెండవ ఏఎన్ఎం లు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రెండు దశాబ్దాలుగా వీరితో పని చేయించుకున్న ప్రభుత్వాలు చివరకు రిటైర్మెంట్ సమయంలో వట్టి చేతులతో ఇంటికి పంపించడం ఏమాత్రం సమంజసం కాదని ఆయన ఉద్ఘాటించారు. నూతన ఆర్థిక విధానాలతో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వంటి పేర్లతో ఉద్యోగాలను సృష్టించి అరకోరా జీతాలు ఇస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఉద్యోగాన్ని వదులుకోలేక మరొకవైపు చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని పోషించుకోలేక కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2021 వ సంవత్సరంలో పిఆర్సి అమలులోకి వస్తే ఇప్పటివరకు పిఆర్సి బకాయిలు చెల్లించకపోవడం అధికారుల లోపమేనన్నారు. గత ప్రభుత్వ కాలంలో రెండవ ఏఎన్ఎంలు తమను బేషరత్ గా రెగ్యులర్ చేయాలని పోరాటం చేశారని, అది సాధ్యం కాదని అప్పటి ప్రభుత్వం తేల్చి చెప్పిన కారణంగా కనీసం 100శాతం గ్రాస్ శాలరీ నైన ఇవ్వాలని తాము కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ తర్వాత కార్మిక నాయకులతో జరిగిన చర్చల్లో భాగంగా గ్రాస్ శాలరీ అమలు తీరుకొరకు త్రిసభ్య కమిటీని వేశారని, కానీ ఇంతవరకు దాన్ని అమలు చేయకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. ఇప్పటి ప్రజా ప్రభుత్వమైనా స్పందించి వీలైనంత త్వరగా సెకండ్ ఏఎన్ఎం లకు 100శాతం గ్రాస్ శాలరీని ఇవ్వాలని ఆయన కోరారు. పోస్టుల పెంచడంతో వీరు రెగ్యులర్ అయ్యే అవకాశం ఉందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓపి ఏఎన్ఎం ను శాంక్షన్ చేయడం, యూపీఎస్సీలలో ప్రతి సబ్, సెంటర్ లో కాంట్రాక్ట్ ఏఎన్ఎం తో పాటు రెగ్యులర్ ఏఎన్ఎం ను నియమించడం ద్వారా మొత్తం 2000 పోస్టులు పెరిగే అవకాశం ఉందన్నారు. కావున ప్రభుత్వం వెంటనే చొరవ చూపి ఆయా పోస్టులను మంజూరు చేసి నియామకాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు. లేనియెడల ఈనెల 17 నుండి నిరవధిక సమ్మె చేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం లో అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం ( ఏఐటియుసి) జిల్లా అధ్యక్షురాలు పోలే రత్నకుమారి,జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల గీతా రాణి,మాధురి చిత్రం, సరిత,రుక్సాన,అలివేలుమంగా, సులోచన, అన్నమ్మ, ధనలక్ష్మి, హరిత, శ్రీలత, గీత, భాగ్యలక్ష్మి, సువర్ణ,రేబాక,పుష్ప, పద్మావతి , రూప, విజయలక్ష్మి, వెంకటమ్మ, హైమవతి సునీత, చంద్రకళ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు పని కల్పిస్తా

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్థపు మురళి



**రామన్నపేట ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి**రామన్నపేట మండల పరిధిలోని బొగారం చేనేత సహకార సంఘం ను గురువారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్థపు మురళి సందర్శించారు. చేనేత కార్మికులకు పని కల్పిస్తానని, తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు కోడి పాండునాథ్ శాలువా తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇడెం శ్రీనివాస్, కమిటీ సభ్యులు రచ్చ ఆనంద్, వనం ఆంజనేయులు, సిలువేరు కైలాసం, చేనేత సహకారం మాజీ అధ్యక్షులు జిల్లా దత్తాద్రి ,భోగ ఈశ్వరయ్య, జల్ల రఘురాములు ,గందూరి వెంకటేశ్వర్లు , బడుగు నవీన్, సింగం సత్యనారాయణ, తిరందాస్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# కుంకుడుపాముల వాసికి డాక్టరేట్



**రామన్నపేట ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి**మండలంలోని కుంకుడు పాముల గ్రామానికి చెందిన నిమ్మ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆంధ్ర యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. డాక్టర్ ఎల్. కృష్ణకాంత్ రెడ్డి,డాక్టర్ హిమబిందు పర్యవేక్షణలో రసాయన శాస్త్రంలో టోటల్ సింతసిస్ ఆఫ్ లాక్టోన్ కంటైనింగ్ నేచురల్ ప్రొడక్ట్స్ సుమాల్యాక్టిన్ ఏ. పాండన్ గోలైడ్ 1 అండ్ విట్టరీలైడ్ ఏ అనే క్యాన్సర్ పరిశోధనకు గాను డాక్టరేట్ పట్టా లభించింది. నిమ్మ రెడ్డి రాజశేఖర్ రెడ్డి తల్లిదండ్రులు బాల్రెడ్డి లక్ష్మమ్మలు. ప్రస్తుతం ఆయన అరజెన్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ లో అసిస్టెంట్ సైంటిస్ట్ గా పని చేస్తున్నారు. డాక్టరేట్ ను సాధించిన రాజశేఖర్ రెడ్డిని కుంకుడు పాముల గ్రామస్తులు అభినందించారు.

# పదవ తరగతి విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలి

## -ఎంపీడీఓ బి.యాకుబ్ నాయక్



**రామన్నపేట ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి**ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల మార్గదర్శకంలో పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపిడిఓ యాకుబ్ నాయక్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గురువారం తెల్లవారుజామున మండల వ్యాప్తంగా పదవ తరగతి బోధించే ఉపాధ్యాయులు తమ దత్తత విద్యార్థులు తలుపు తట్టే కార్యక్రమంలో విభజించారు విద్యార్థుల ప్రగతిని ఉత్తమ ఫలితాల సాధనకు తీసుకోవలసిన జాగ్రత్తలను తల్లిదండ్రులకు వివరించారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో బి. యాకుబ్ నాయక్ పలువురు విద్యార్థుల ఇండ్లకు వెళ్లి పలు సూచనలు చేశారు. పిల్లలను మొబైల్ లకు దూరంగా ఉంచాలని చెప్పారు. ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థికి ఐదువేల రూపాయలు నగదు ప్రోత్సాహకం అందజేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల విద్యాధికారి జి. జ్యోతి సీనియర్ ఉపాధ్యాయులు సృజన ఉన్నారు.

# ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**నాగారం ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో మాదిగల ఏబిసిడి వర్గీకరణ ఆమోదం తెలుపుతూ సర్వేలో బి సి ల జనాభా 42 శాతం గా గుర్తిస్తూ ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగరం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మండల అధ్యక్షులు తోడుసు లింగయ్య కన్నెబోయిన వెంకట బిక్షం జాజుల వీరయ్య కొండ మల్లేష్ నాతి వీరమల్లు అనంతల వెంకటయ్య పానుగంటి నరసింహారెడ్డి భయ్యం వెంకన్న మంగదుడ్ల దశరథ పాల్వాయి పరశురాములు జాన్ వెస్లీ భాను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వలి ఉపాధ్యక్షులు దేవరకొండ కృష్ణ ఆకారపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఆమోదం పట్ల సీఎంకు కృతజ్ఞతలు



**నార్కట్ పల్లి ఫిబ్రవరి 6 ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింప చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం లకు బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కొంపెల్లి సైదులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు గౌడ్, జేరిపోతుల భరత్ గౌడ్, సట్టుసత్తయ్య, దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్, సమద్, సామ కొండల్ రెడ్డి, పాల్గొన్నారు.

# పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలి

## -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
## -రాములబండ తండా పిహెచ్సి ఆకస్మిక తనిఖీ



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** నల్గొండ సమీపంలోని రాములబండ తండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రసవాలతోపాటు, పేద ప్రజలకు ఇంకా మంచి వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. గురువారం ఆమె రాములబండ తండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్లను, సౌకర్యాలను అన్నిటిని పరిశీలించారు. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మంచి వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ ప్రసవాల సంఖ్యను పెంచాలని, అలాగే వైద్య పరీక్షలు, ఓపిని పెంచాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాములబండ తండా పి హెచ్ సి లో స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ లేనందున ఇబ్బందిగా ఉందని, స్టాఫ్ నర్స్ తో పాటు, ల్యాబ్ టెక్నీషియన్ ను ఏర్పాటు చేయాలని కోరగా, తక్షణమే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, తదితరులు ఉన్నారు.



## బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ ఓబిసి డిపార్ట్మెంట్ అధ్యక్షులు జిల్లపల్లి పరమేష్



**నల్గొండ, ఫిబ్రవరి 6 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కులగణన చేపడతామని మాట ఇచ్చి మాట ప్రకారం కులగణనను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బిసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి అధ్యక్షులు నూతి శ్రీకాంత్ లకు కాంగ్రెస్ పార్టీ ఓబిసి డిపార్ట్మెంట్ అధ్యక్షులు జిల్లపల్లి పరమేష్ ఒక ప్రకటన లో ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా బలహీన వర్గాల అభ్యున్నతికి ఎప్పుడూ తోడ్పడుతుందని, మాటే ఇస్తే నిరూపిస్తుందని అది కుల గణన తో రుజువైందన్నారు.

## రఘునాథపురం ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**రాజాపేట, ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి)** రాజాపేట మండలం రఘునాథపురం ఉన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఒక వ్యవస్థ పని చేయడానికి కావలసిన అనేక విషయాలను గూర్చి స్వపారి పాలన దినోత్సవం తెలుపనుందన్నారు. ప్రధానోపాధ్యాయురాలిగా డీ. సౌజన్య, డిఈఓగా అఖిల, కలెక్టర్ గా లిప్సిక్ ఎమ్మెల్యేగా యూనిస్ బాబా, జెడ్పి చైర్మన్ గా విశాల్, సర్పంచ్ గా బింగి సాయి తేజ లతోపాటు పలువురు ఉపాధ్యాయులుగా బోధనేతర సిబ్బందిగా చక్కగా వ్యవహరించారు. న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు వ్యవహరించినట్లు చెప్పారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది. సపరిపాలన దినోత్సవం సందర్భంగా పాల్గొన్న వారినందరిని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## మృతురాలి కుటుంబానికి బొడ్డు భాస్కర్ 5వేల ఆర్థిక సాయం



**రాజపేట, ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి)** రాజపేట మండలం కుర్రారం గ్రామంలో గంపల లచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందగా గురువారం కుటుంబానికి బీఆర్ఎస్ యువజన నాయకులు బొడ్డు భాస్కర్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో నీల నరసయ్య, ఎర్రగుంట అనిల్, మాచర్ల వెంకటేష్, సోలిపురం గోపాల్, వల్లూరు రామ నర్సయ్య, వల్లూరి నర్సయ్య, వల్లూరి సంజీవ, ఏలూరు సిద్దయ్య, ఎర్రగుంట నరసయ్య, ఎర్రగుంట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**రామన్నపేట ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి** మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన బత్తుల బక్క బక్క మల్లయ్య అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందారు. అనంతరం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి సహకారంతో 32 వేల రూపాయలు మంజూరయ్యాయి. మంజూరైన చెక్కును మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బత్తుల నవీన్ కుమార్ గురువారం నాడు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ అనంతచారి, బిమగాని కృష్ణయ్య, తునికేశి శ్రీనివాస్ రెడ్డి,బత్తుల పెద్దోళ్ల మల్లేశం, మెండే కృష్ణా, దాసరి మల్లేశం, యూత్ నాయకులు దిండు శ్రవణ్ కుమార్, దొంత్రబోయిన గణేష్, కొమ్ము ప్రశాంత్, తొర్పునూరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆఫీస్ సాక్షిగా....!

### "పసుపు ముగ్గులు, కొబ్బరి కాయలు,....."
### చేతబడి "భయం...తో జనం పరుగులు....!!





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 06, ( ప్రజాజ్యోతి ):** ఆధునిక విజ్ఞానం అంబరంలో దూసుకెళ్తున్నా.... రోడ్డుపై పసుపు,కుంకుమ ముగ్గులు కొబ్బరికాయలు, కనిపిస్తే... దాటి వెళ్లడం సరి కదా... భయంతో పరుగులు తీసే పరిస్థితి ఇంకా కొనసాగుతూనే ఉంది. పట్టణం నడిబొడ్డులో కూత వైట్ దూరంలో సబ్ కలెక్టర్, డిఎస్పి కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఉన్న... సాక్షాత్తు మున్సిపల్ కార్యాలయం ఎదుట గురువారం తెల్లవారుజామున పెద్ద ఎత్తున పసుపు కుంకుమలతో వృత్తాకారంలో ముగ్గులు, అందులో కొబ్బరికాయలు, మిరపకాయలు జీడి గింజలు దర్శనం ఇవ్వడంతో ఆవైపు వెళ్లేందుకు జనాలు భయాందోళనలు వ్యక్తం చేశారు. తమ రూటు మార్చుకొని వేరే వైపు వెళ్లడం గమనార్హం. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వగా శుభ్రం చేయవలసిందిగా పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. వారు కూడా బిక్కు బిక్కుమంటూ.. మాకేం కర్మ రా బాబు అనుకుంటూ తప్పనిసరి పరిస్థితుల్లో చెత్త ఎత్తి ట్రాక్టర్లు వయసుకుని వెళ్లారు దీంట్లో పాలచారులు ఊపిరి పీల్చుకున్నారు. పట్టణంలోనే పరిస్థితి ఈ విధంగా ఉంటే ఇక పల్లెటూర్ల సంగతి ఏమిటో మరి..!


## బిక్షాటనతో నిరసన తెలిపిన రైతు జేఏసీ

### -సాగునీరు సాధించే వరకు నిరసన ఆగదన్న అఖిలపక్షం



**రాజాపేట, ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి)** రాజపేట మండలానికి సాగునీరు సాధించేవరకు అఖిలపక్ష ఉద్యమం ఆగదని రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ తెలిసి చెప్పారు. గురువారం నిరసన కార్యక్రమంలో భాగంగా రాజాపేట మండల కేంద్రంలో భిక్షాటన చేపట్టారు. రైతు జేఏసీ జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకులజస్వంత్ ఆధ్వర్యంలో జేఏసీ కో కన్వీనర్ కాయితి బాల్ రెడ్డి అఖిలపక్ష నాయకులతో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల రమేష్ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, గౌరవ అధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, సాధనబోయిన శంకరయ్య, చిగుళ్ల బీరయ్య, నాగపురి పుల్లయ్య, చలమల్లపల్లి లక్ష్మణ్, రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్, సింగారం మాజీ సర్పంచ్ కరుణాకర్, బోనాల వెంకటయ్య, నీల బిక్షపతి, ఉపేందర్ సింగ్, రైతు డైరెక్టర్ గుర్రం నర్సింలు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వివిధ గ్రామాల మహిళా రైతులు, అనేకమంది రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేవాలయం భూమిని పరిరక్షించాలని ఎమ్మెల్యే కుంభంకు వినతి



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి)** మండలం పరిధిలోని ఇంద్రియాల గ్రామంలోని శ్రీ రాజగోపాల స్వామి దేవస్థాన భూమిని కబ్జాకు గురికాకుండా పరిరక్షించాలని గురువారం రోజున ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి దేవస్థానం కమిటీ గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ చైర్మన్ చింతల రామకృష్ణ మాట్లాడుతూ రాజగోపాల స్వామి దేవస్థానం భూమి సర్వే నెం. 460/1 460/2 460/3 లో కొందరు తమ పలుకుబడితో తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేసుకున్నారని, దేవాలయం భూమి సర్వే పూర్తి అయ్యేవరకు ఎవరు భూమిని సాగు చేయకుండా నిలపాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ చింతల రామకృష్ణ మాజీ సర్పంచులు బండి కృష్ణ గౌడ్ టీంగిలికార్ వెంకటేష్ కాంగ్రెస్ గ్రామాశాఖ అధ్యక్షులు పానుగంటి లింగస్వామి బీమగోని రాజరాం బద్దం రాజేశ్వర్ ఎర్ర లక్ష్మణ్ చింతల ఉపేందర్ దొడ్డి సుధాకర్ గరిశే మురళి తదితరులు పాల్గొన్నారు.

## వేతనం బకాయిలు చెల్లించాలంటూ... మున్సిపల్ కార్మికుల ఆందోళన

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 06, ( ప్రజాజ్యోతి ):** పెరిగిన వేతనం బకాయిలు వెంటనే చెల్లించాలంటూ మున్సిపల్ కార్మికులు గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వం 2021 లో కార్మికులకు వేతనం పెంచిందని తెలిపారు. అప్పటి నుంచి జూన్ 2023 వరకు పెంచిన వేతనం ఇవ్వలేదని వెంటనే పెండింగ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సబ్బులు, దుస్తులు, టవల్స్, కొబ్బరి నూనె,చెప్పులు, బూట్లు, గ్లౌజులు ఇవ్వాలన్నారు. చనిపోయిన కార్మికులకు దహన సంస్కారాలకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం నాయకులు తిరుపతి రామ్మూర్తి, లక్ష్మీనారాయణ, వాడపల్లి రమేష్, సీహెచ్ వెంకన్న, కార్మికులు మోహన్ నాయక్, అబ్రహం, కళావతి, వెంకన్న, లింగయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, రవీందర్, విజయలక్ష్మి, సుశీల, కోటయ్య, రాధా, సరోజ, లక్ష్మమ్మ, కనకయ్య పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం గ్రామానికి అంబులెన్స్ దానం




**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 06, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఉప్పల లింగస్వామి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. అనంతరం అంబులెన్స్ గ్రామానికి అందజేశారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా గ్రామానికి సేవ చేయాలనే అంబులెన్స్ అందజేశానని, మెడికల్ క్యాంపును నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్, మాజీ ఎంపీపీ వాంకుడోత్ బుజ్జి, మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి, జిల్లా నాయకులు మందు గుల బాలకృష్ణ, కరెంటు బిక్షపతి నాయక్, ఏపూరి సతీష్, ఎండి అక్బర్, నరసింహ, వీరమల్ల వెంకటేష్ గౌడ్, మండల కమిటీ అధ్యక్షుడు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు. వైద్య శిబిరంలో పలువురికి చికిత్సలు చేసి ఉచితంగా మందులను అందజేశారు.

## పజాసేవ చేసేందుకు ఎస్ ఫౌండేషన్ స్థాపన. ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**నాగారం ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి.** ప్రజాసేవ చేసేందుకు ఎస్ ఫౌండేషన్ స్థాపించినట్లు మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ఇటీవల నాగారం మండల కేంద్రంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడోత్సవాలు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామస్థాయి క్రీడలలో గెలుపొందిన వారికి బుధవారం రాత్రి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ ఎస్ ఫౌండేషన్ ద్వారా అనేకమంది నిరుపేదలకు సేవ చేయనున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు ఎస్ ఫౌండేషన్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని అన్నారు. రాజకీయాలకతీతంగా కులమతాలకు అతీతంగా సేవ చేయడమే ఎస్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ కబడ్డీ వాలీబాల్ పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన వారికి 25 వేల రూపాయల నగదు షీల్డు ద్వితీయ బహుమతి పొందిన వారికి 20 వేల రూపాయల నగదు షీల్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీడి బిక్షం గుండ గాని అంబయ్య కల్లెట్లపల్లి ఉప్పలయ్య చిప్పలపెల్లి చిరంజీవి కూరం మణి వెంకన్న గుంటకండ్ల మణిమాల దోమల బాలమల్లు చిల్లర చంద్రమౌళి చిప్పలపెల్లి సోమయ్య కన్నెబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## 1200 కేజీల నల్ల బెల్లం 350 కిలోల పటిక స్వాధీనం



**తుంగతుర్తి, ఫిబ్రవరి 6, (ప్రజా జ్యోతి)** నిషిద్ధ నల్లబెల్లం. పటిక అక్రమంగా బొల్లోరో వాహనంలో తరలిస్తుండగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసిన సంఘటన తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ రాకేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎక్సైజ్ ఇన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆదేశాల ప్రకారం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ బి సంతోష్ ఆధ్వర్యంలో సారా నిర్మూలల్లో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే గురువారం ఉదయం తిరుమలగిరి మండలంలోని వెలిశాల ఎక్స్ రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానంగా వచ్చిన బొల్లోరు వాహనం తనిఖీ చేయగా అందులో నిషిద్ధ 1200 కేజీల నల్ల బెల్లం. 350 కేజీల పటిక తరలిస్తుండగా పట్టుకొని స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వాహన డ్రైవర్ నవావత్. సాహు. కర్నాలకుంట తండకు చెందిన గుగులోతు యాకన్న ను అదుపులోకి తీసుకోగా నవీన్ అనే వ్యక్తి పరారయ్యాడని తెలిపారు. ఈ మేరకు వీరిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేసుకొని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు ఈ తనిఖీల్లో ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై పి గోపాల్. హెడ్ కానిస్టేబుల్స్ అప్సర్. అయూబ్ తో పాటు కానిస్టేబుళ్లు బ్రహ్మం. ప్రశాంత్. మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో..

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**కంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంపై 10న ఇందిరాపార్క్ వద్ద ప్రజా సంఘాలతో ధర్నా - సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి**



**పాలక వీడు, ఫిబ్రవరి 6(ప్రజా జ్యోతి ):** పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేకమైనదని, కాకులను కొట్టి గద్దలకు పెట్టిన చందంగా ఉందని, పేదలకు ఇస్తున్న సబ్సిడీలకు కోతలు పెట్టి, కార్పొరేట్ శక్తులకు సబ్సిడీలు ఇచ్చే విధంగా ఉందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. గురువారం సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి పదివేల కోట్ల కోతలు, ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ పెంచకపోవడం, ప్రైవేటీకరణకు పెద్దపీట వేశారని, మహిళలకు, పేదల అభివృద్ధికి బడ్జెట్లో కేటాయింపులు లేవని మండిపడ్డారు. ఒక కోటి 85 లక్షల కోట్ల అప్పులు చేసి, పెద్ద ఎత్తున వడ్డీల భారం మోపుతూ, ప్రజలపై పన్నుల మీద పన్నులు వేస్తూ సంపన్నులు, కార్పొరేట్ శక్తులను పెంచి పోషిస్తుందని బిజెపి ప్రభుత్వంపై మండిపడ్డారు. పేదలకు నివాస గృహాలు లేవు, విద్య, వైద్య సౌకర్యాలు లేవు, ఉపాధి అవకాశాలు లేక కూలీలు గ్రామాల నుండి పట్టణాలకు వలసలు పోతున్నారని , రైతుల ఆత్మహత్యలు రోజురోజుకీ పెరుగుతున్నా మోడీకి పట్టవని ఎద్దేవా చేశారు. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం దాటినా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదని ఘాటుగా విమర్శించారు. పేదలకు ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకం, రైతు భరోసా, రేషన్ కార్డులు, పోడు భూములకు పట్టాలు, నిరుద్యోగ కల్పన, తదితర అనేక హామీలను ఎక్కడ పూర్తిగా అమలు చేయలేకపోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, పాలకవర్గం హామీలను అమలు చేయడానికి ప్రభుత్వానికి ఆదాయం లేదంటున్నారు, ఆ విషయం ప్రజలకు హామీలు ఇచ్చేటప్పుడు తెలువదా అని ప్రశ్నించారు. ఈనెల 10వ తారీఖున ఇందిరాపార్క్ వద్ద ప్రజా సంఘాలతో పెద్ద ఎత్తున మహా ధర్నా చేపడుతున్నామని, దాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన స్పష్టం చేశారు. మాజీ సర్పంచ్ సీపీఎం నాయకులు మీసాల కాశయ్య ఆశయ సాధనకు కృషి చేస్తామని కుటుంబానికి పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందన్నారు. అనంతరం స్థూపాన్ని ఆవిష్కరించారు. సమాజంలో అందరి కోసం ఎర్రజెండా పని చేస్తే, కొందరి కోసమే ఇతర పార్టీలు పనిచేస్తాయని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగన్న అన్నారు. ఇటీవల మరణించిన పాలకీడు మండల మాజీ సర్పంచ్ ( సిపిఎం) మీసాల కాశయ్య స్మారక స్థూపాన్ని ఆయన గురువారం కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను మిర్యాలగూడ ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో, మీసాల కాశయ్య సర్పంచిగా పనిచేశారని తెలిపారు. సర్పంచిగా గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ, తన వంతుగా పార్టీ ఎదుగుదలకు కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన అనారోగ్యంతో చిన్న వయసులోనే మరణించడం తనను బాధించిందని, ఆయన లేని లోటు కుటుంబానికి, స్థానికంగా పార్టీకి పూడ్చలేనిది అన్నారు. పార్టీ స్థానిక నాయకత్వం సహకారంతో స్థూపాన్ని నిర్మించడం పట్ల కుటుంబాన్ని అభినందించారు. కాశయ్య పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేశారని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం పనిచేయాలని స్థానిక నాయకత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, మాజీ జెడ్పిటిసి ముషం నరసింహ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మట్టేష్, మాజీ సర్పంచి గుర్రం ధన మూర్తి, రాఘవరెడ్డి, మండల కమిటీ సభ్యులు దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి, మల్లారెడ్డి, యేసు రత్నం, ఆర్లపూడి వీరభద్రం, నాయకులు ఎల్లయ్య, రామిరెడ్డి, కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టిబి రోగులకు డ్రోన్ సేవలు ప్రారంభం




**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 06 (ప్రజాజ్యోతి)** ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ ప్రాజెక్టులో భాగంగా భూదాన్ పోచంపల్లి మండలంలో లాంచనంగా డ్రోన్ సేవలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జూలూరు ఉప కేంద్రంలో క్షయ నిర్మూలనలో భాగంగా ఐసిఎంఆర్ ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా స్పూటం శాంపిల్స్ భువనగిరిలోని జిల్లా ఆసుపత్రికి పంపించడం జరిగినది. అనంతరం జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యశోద మాట్లాడుతూ భారతదేశంలో టీబి నిర్మూలన లక్ష్యంగా దేశంలో నాలుగు రాష్ట్రాలలో ఒక్కొక్క కేంద్రంలో ఈ కార్యక్రమంను పైలట్ ప్రాజెక్టుగా నిర్వహించడం జరుగుతుంది. ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ బీబీనగర్ సహకారంతో ఈ కార్యక్రమమును మండలంలో ఈరోజు డ్రోన్ సేవలు ప్రారంభించడం జరిగింది. ఈ సేవలు మండలంలో నిర్ధారించిన ప్రణాళిక ప్రకారం అన్ని గ్రామాలలో అందుబాటులోకి త్వరలో రానున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని డాక్టర్ శ్రీవాణి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోతా రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ వసంత ఆరోగ్య ఉప కేంద్రం జూలూరు ఆరోగ్య కార్యకర్తలు భవాని సంధ్యారాణి టి బి నోడల్ పర్సన్ ఎంఎ బేగ్,లక్ష్మణ్ బాబు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యను అందించాలి

**విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందించాలి ఘనంగా సెయింట్ జోసెఫ్ సిసిఆర్ విద్యానిలయం వార్షికోత్సవం**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి):** విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్, గుంటూరు ప్రొవెన్సియల్ ఉడుముల శౌరిలమ్మ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలో ఉన్న సెయింట్ జోసెఫ్ సిసిఆర్ విద్యా నిలయం 49వ వార్షికోత్సవం సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విజ్ఞ అంటే గణితం సైన్సు ఐఐటి ఎంసెట్ పరీక్షల్లో మార్పులు మాత్రమే కాదని పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యతను గుర్తించి వారికి ఇష్టమైన రంగాల్లో ప్రోత్సహించడమే నిజమైన విద్య అని అన్నారు. కోదాడ సిసిఆర్ పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశ నలుమూలల నుంచి వివిధ హోదాలలో సేవలందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం చదువులో, క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభకనపరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఆన్ జ్యోతి, ఫాదర్ చిన్నపరెడ్డి, డాక్టర్ అభిరామ్, పార్థు, శ్యాంసుందర్, రజని, జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్, ముత్తవరపు రామారావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాలి

**-మానవ వికాస వేదిక రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ భాస్కర్**

**-కళాశాల విద్యార్థులకు సైన్స్ పై అవగాహన సదస్సు**




**హుజూర్ నగర్, ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి):** విద్యారులు మూఢనమ్మకాలను వదిలి శాస్త్రీయ అవగాహన పెంపొందించు కోవాలని మానవ వికాస వేదిక రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ భాస్కర్ కోరారు. ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో గురువారం ప్రియదర్శిని కళాశాలలో కరస్పాండెంట్ పశ్య శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సైన్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ 1928 ఫిబ్రవరి 28, సర్. సి. వి. రామన్ "రామన్ ఎఫెక్ట్" కనుగొన్న రోజు కావున ఆ రోజును "జాతీయ సైన్స్ దినోత్సవముగా జరువు కుంటున్నామాని తెలిపారు. నిత్య జీవితం లో సైన్స్ ఆవశ్యక్తితను వివరించారు. మానవ ప్రగతికి సైన్స్ కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మా. వి. వే. నాయకులు పి. వి. దుర్గా ప్రసాద్ వల్లవు దాసు వెంకటేశ్వర్లు, అధ్యాపకులు బాల సైదులు పాల్గొన్నారు, జక్కుల రమేశ్, తదితరులు పాల్గొన్నారు .

# స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**అనంతగిరి పిబ్రవరి 06( ప్రజా జ్యోతి)** అమీనాబాద్ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించడంతో పాటు ఎంఈవో గా ధారావతు స్వరూప, హెచ్‌ఎం గా లక్ష్మీ ప్రసన్న పాఠశాలకు రావడం పలువురిని ఆకర్షించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు పాల్గొని వివిధ వేషధారణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో త్రిపురవరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు దొంగరి లక్ష్మీ, నరసయ్య, ఉపాధ్యాయులు సామర్థపు శౌరి, చిలుకల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లిలో మండల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

**- కబడ్డీ పోటీలు ప్రారంభించిన సీఐ**

**- డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని క్రీడా పోటీలు**



**నాంపల్లి, ఫిబ్రవరి,06(ప్రజా జ్యోతి):** నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ ఆదేశాల ప్రకారం మిషన్ పరివర్తన్– యువతేజం కార్యక్రమంలో భాగంగా గురువారం నాంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల స్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనంతుల నవీన్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. మన జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రతి గ్రామాన్ని డ్రగ్స్ లేని గ్రామంగా చూడాలనే లక్ష్యంతో మండల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించినట్లు తెలిపారు. క్రీడల వలన మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అలాగే శారీరకంగా, మానసికంగా, దృఢంగా ఉంటారని, స్నేహభావం పెంపొందిస్తుందన్నారు. అనంతరం స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ మొగుళ్ళ శోభన్ బాబు మాట్లాడుతూ క్రీడలు చెడు అలవాట్లకు దూరంగా ఉండడానికి పెంపొందిస్తాయని అన్నారు. అదేవిధంగా కబడ్డీ పోటీలలో పాల్గొనే జట్లన్ని శుక్రవారం ఉదయం అందుబాటులో ఉండాలని, స్థానికులు, క్రీడాకారులు పోలీస్ శాఖ వారికి సహకరించాలని, ఈ పోటీలను సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు.

# శివారెడ్డి గూడెం- దంతుర్ బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలి

**- సిపిఎం మండల కార్యదర్శి కోటా రామచంద్రా రెడ్డి**



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 06 (ప్రజాజ్యోతి)** మండలంలోని శివారెడ్డి గూడెం-దంతుర్ గ్రామాలకు వెళ్లే దారిలో గల చిన్నఎరు వద్దా బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ చిన్నఏరు వద్దా 2019లో వర్షాలు వచ్చిన సందర్భంగా రోడ్డు మొత్తం కొట్టుకుపోయి వాహనదారులకు ఇబ్బందులు పడుతున్న సందర్భంలో అక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బడ్జెట్ కేటాయించగా 2022లో పనులు ప్రారంభించి ఇప్పటివరకు పిల్లర్లను ను కూడా పూర్తిస్థాయిలో నిర్మాణం చేయకుండా నిర్లక్ష్యంగా పనులు చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి బ్రిడ్జి పనులు వేగవంతం చేసి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మున్సిపల్ పట్టణకార్యదర్శి దుబ్బాక జగన్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి శాఖ కార్యదర్శి వారాల మల్లారెడ్డి పట్టణ కమిటీ సభ్యులు బుగ్గల లక్ష్మయ్య నాయకులు వీరారెడ్డి జనార్దన్ రెడ్డి అలీ యాదిరెడ్డి లక్ష్మీ నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొప్పుల వేణారెడ్డి పెళ్లి రోజు సందర్భంగా పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేసిన కక్కిరేని శ్రీనివాస్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి):** రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి శ్రీ కొప్పుల వేణారెడ్డి పెండ్లి రోజు సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా పరిషత్ బాలుర పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులు 80 మంది కి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ పరీక్ష ప్యాడ్లు, స్కేలు ,, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని బీద విద్యార్థిని,విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్కేళ్లు, పెన్నులు,స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు వేణారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,సునీత,సుమతి ,అరుణాభారతి,మంజుల,ఉపేందర్,విశ్వజ్ఞ చారీ,పుష్ప లీల,మధుసూదన్ రెడ్డి, పెర్సిస్ ప్రిస్కిల్ల,అరుణకుమారి,వెంకటేశ్వర్లు,రాధికా,శ్రీనివాస్,ఉమా,వెంకటేశ్వర్లు,జయప్రద,లక్ష్మి నారాయణ,పూర్వ విద్యార్థులు సంతోష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి...!

**- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**

**క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకే 'మిషన్ పరివర్తన్' క్రీడలు**

**- డీఎస్పీ రాజశేఖర్ రాజు**





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 06, ( ప్రజాజ్యోతి ):** గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలంపాటి ఆకాంక్షించారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూరల్ ఎస్సై పిల్లి లోకేష్ యాదవ్ పర్యవేక్షణలో 'మిషన్ పరివర్తన్ –యువతేజం ' పేరిట ఏర్పాటు చేసిన మండల స్థాయి కబడ్డీ క్రీడలను డిఎస్పి కే. రాజశేఖర్ రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడగా పేరుగాంచిన కబడ్డీ అంతర్జాతీయ స్థాయికి చేరుకుందని, క్రీడాకారులు ఆటలో రాణించాలని అన్నారు. డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ఏర్పాటు చేసిన క్రీడలతో గ్రామీణ యువతకు పోలీసులకు మధ్య స్నేహభావం పెరుగుతుందన్నారు. యువత సెల్ ఫోన్ లకు అంకితం కాకుండా, ఆధునిక పోకడలతో పక్కదారి పట్టకుండా క్రీడలు ఎంతగానో దోహదపడతాయి అన్నారు. మానసిక శారీరక వికాసానికి, క్రీడలు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఆటల్లో గెలుపు ఓటమి లు సహజమని, వాటిని స్ఫూర్తిగా తీసుకుంటే ఓడినవారు మరింత మెరుగైన క్రీడ కోసం ప్రయత్నిస్తారని, గెలిచినవారు క్రీడల్లో మరింత నైపుణ్యం సాధించే ప్రయత్నిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ పీ. నాగార్జున, ఎస్సై లు సైదిరెడ్డి, చల్లా శ్రీనివాస్ యాదవ్, వెంకటేశ్వర్లు, హరీష్ రెడ్డి,ఏఎసైలు మట్టయ్య, శ్రీనివాస్ బిక్షం, ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాస్, హెడ్మాస్టర్ ధర్మానాయక్, కుర్ర కృష్ణకాంత్ నాయక్, పీడీలు కట్టబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, సైదులు, మనోహరి, శ్రీనివాస్ రెడ్డి,ఎన్ సావిత్రి, ఎస్. కె షాహిద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంద దశరథ కుటుంబ సభ్యులకి ఆర్థిక సహాయం

**నార్కట్ పల్లి ఫిబ్రవరి 6 ( ప్రజా జ్యోతి ):** ఇటీవల అనారోగ్య కారణంగా మరణించిన తాజా మాజీ వార్డు నెంబర్ మంద దశరథ కుటుంబ సభ్యులకు తన వంతుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాయం శ్యాంసుందర్ రెడ్డి, అక్కెనపల్లి మాజీ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్, కొనం సత్యం, ముద్దం నవీన్, వేముల సైదులు, మందగిరి, మహేష్ పాల్గొన్నారు.



# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత







## - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
## మార్కండేయ బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే కుంభం పూజలు

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 06 (ప్రజాజ్యోతి)** ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి 48వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రోజున ఎమ్మెల్యే కుంభం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మహిళా భక్తులు స్థానిక టూరిజం పార్క్ నుండి దేవాలయం వరకు కలశాల తో నీటిని తీసుకువచ్చి స్వామివారికి అభిషేకం చేశారు. అనంతరం రాత్రి పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను వివిధ పాఠశాలల విద్యార్థులచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కండేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులు డాక్టర్ సీత సత్యనారాయణ తడక వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్ ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ కోశాధికారి ఇంజమూరి యాదగిరి ధర్మకర్తలు మహిళలు కాంగ్రెస్ నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం పొలిటికల్ కమిటీ చైర్మెన్ గా కక్కిరేణి శ్రీనివాస్ నియామకం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ గా సూర్యాపేటకు చెందిన జిల్లా ఆర్య వైశ్య సంఘం ఉపాధ్యక్షులు కక్కిరేణి శ్రీనివాస్ నియామకమ య్యారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతి కొరకు కృషి చేస్తానని తెలిపారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన నోముల కుమార్



**రామన్నపేట ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి**
రామన్నపేట  మండలం నీర్నెముల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త  నోముల కుమార్ గురువారం హైదరాబాద్ లో మంద కృష్ణ మాదిగను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగకు అండగా ఉంటామని తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా మహిళ నామినేషన్

**నిడమనూరు, ఫిబ్రవరి 06 (ప్రజాజ్యోతి)**: నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిడమనూరు మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ అర్వ స్వాతి గురువారం తన నామినేషన్ పత్రాలను జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి అందించి నామినేషన్ వేశారు. కాగా అర్వ స్వాతి గత సర్పంచ్ ఎన్నికల్లో వేంపాడు సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈమె ఉత్తమ గ్రామ సర్పంచ్ గా అవార్డు కూడా పొందారు. మహిళ ఎమ్మెల్సీ అభ్యర్థిగా స్వాతి నామినేషన్ దాఖలు చేయడంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జిల్లాలో ఆసక్తికరంగా మార్గనున్నాయి. ఆమె వెంట పలువురు,పాల్గొన్నారు.





## సాయిబాబా మందిరంలో అన్నదానం, పూజలు

**కోదాడ రూరల్ ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో సాయిబాబా మందిరంలో గురువారం అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం దాతలు గాయం కేశారెడ్డి, తులిశమ్మ కుటుంబ సభ్యుల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు నల్లపాటి నరసింహారావు, అర్చకుడు సాయిశర్మ, ముంద్రా నరసింహారావు, గురవయ్య, ఎం రామారావు, గుంజా శ్రీను, ధనలక్ష్మి, రమాదేవి పాల్గొన్నారు.